క్లుప్తంగా

లారీల డక్కా వేలం వాయిదా

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట అంగడిలో లారీల డక్కా(అంగడిలో పశువులను లారీల్లోనికి ఎక్కించే గడ్డ), పగ్గాల విక్రయం కోసం బుధవారం నిర్వహించిన వేలం పాటలో సరైన ఆదాయం రాకపోవడంతో ఈఓ లక్ష్మీప్రసన్న వేలాన్ని ఈ నెల 24కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. లారీల డక్కాకు గత ఏడాది రూ.16,62,000లు రాగా, ఈసారి కేవలం రూ.3,12,000లు, పగ్గాల విక్రయానికి గత ఏడాది రూ.3,13,000లు రాగా ఈసారి రూ.1,69.000 మాత్రమే రావడంతో వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

నేడు పాలకుర్తికి ఝాన్సీరెడ్డి రాక



పాలకుర్తి టౌన్: ఎన్‌ఆర్‌ఐ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాలకుర్తికి గురువారం రానున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పేర్కొన్నారు. ఆమె మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో పాము అండాలు ఆటో ప్రమాదంలో మృతి చెందింది. కాగా, బుధవారం గ్రామస్తులు అందరూ కలిసి రూ.30 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. గ్రామ ఐక్యతను చూసి పలువురు గ్రామస్తులను అభినందించారు.

దహన సంస్కారాలకు..

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన కన్నెబోయిన గట్టయ్య ఆర్థిక ఇబ్బందులతో మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పేద కుటుంబం కావడంతో చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు బుధవారం దహన సంస్కారాల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రత్నాకర్‌రెడ్డి,వేల్పుల గట్టయ్య, చల్లారపు శ్యాంసుందర్‌రెడ్డి, కొంతం రవీందర్, కుంచాల సంపత్ రాజు, జీడి ఆనందం, బొట్టు చేరాలు, దార అశోక్‌పాల్, జీడి సంపత్ ఉన్నారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన సర్పంచ్ కందుల రఘుపతి తండ్రి డీలర్ వెంకటస్వామి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. కాగా, బుధవారం ఎమ్మెల్యే రాజయ్య సర్పంచ్‌ను పరామర్శించి అతని తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రైతు వెంకన్న, వలబోజు బ్రహ్మం, మండల రేషన్ డీలర్లు తదితరులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట: గ్రామాల్లోని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నేడు(గురువారం) అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

హైడ్రామాతో దొడ్డి కొమురయ్య స్మారక విగ్రహావిష్కరణ వాయిదా



దేవరుప్పుల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్మారక విగ్రహావిష్కరణ ఎట్టకేలకు హైడ్రామాతో వాయిదా పడింది. మండల పరిధి కడవెండిలో దొడ్డి కొమురయ్య స్మారక సమితి ప్రతినిధి దొడ్డి చంద్రం ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణకు శ్రీకారం చుట్టగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకరించడానికి ఒప్పుకున్నారు. అయితే.. జులై 4న దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా విగ్రహం ఆవిష్కరిద్దామనుకున్న కార్యక్రమం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో గురువారం చీఫ్ సెక్రటరీ శాంతకుమారి, మంత్రి దయాకర్‌రావు చేత ప్రారంభించే విషయం తెరమీదికి వచ్చింది. దీంతో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. విషయం తెలిసిన వామపక్షభావజాల పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వామపక్షభావ పార్టీల ఆధ్వర్యంలోనే జులై 4న మాత్రమే ప్రారంభించాలని ప్రతినిధి చంద్ర అభ్యంతరం చెప్పడంతో ఎట్టకేలకు వాయిదా పడడం గమనార్హం.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జనగామరూరల్: అవమాన భారంతో పెద్దపహాడ్‌కు చెందిన శామంతుల ఉప్పలయ్య మంగళవారం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించి, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్ తెలిపారు.

ధాన్యం డబ్బులేవి..?

- విక్రయించి నెల దాటింది.. రైతుల అకౌంట్లలో జమకాని పైసలు
- నిర్వాహకుల చుట్టూ ప్రదక్షిణలు
- రూ.139 కోట్లు పెండింగ్‌లోనే
- వానాకాలం సాగు పెట్టుబడికి ఇబ్బంది పడుతున్న అన్నదాతలు



రఘునాథపల్లి : ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి నెల దాటినా చేతికి డబ్బులందలేదు. 48 గంటల్లో పైసలు ఖాతాల్లో జమచేస్తున్నామని చెబుతున్న ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలు ఆచరణలో కనిపించడంలేదు. మరో వైపు వానాకాలం పంటల సాగు సమయం ఆసన్నమైంది. పెట్టుబడి కోసం చేతిలో చిల్లిగవ్వ లేక షావుకార్ల వద్దకు పరుగులు తీయాల్సి వస్తోంది.

రూ.291 కోట్లుకు చెల్లించింది రూ.152 కోట్లు

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 195 కొనుగోలు కేంద్రాల ద్వారా 29,061 మంది రైతుల నుంచి ఇప్పటి వరకు 1,41,349 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఇందుకు రూ.291 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. ఇప్పటి వరకు రూ.152 కోట్లు అన్నదాతల ఖాతాల్లో జమయ్యాయి. ఇంకా రూ.139 కోట్లు రావాల్సి ఉంది. ఖాతాల్లో డబ్బులు పడని రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులకు ఫోన్ చేస్తే రేపు, మాపు అని చెబుతున్నారని, ఏం చేయాలో అర్థం కావడంలేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విడతల వారీగా జమ అవుతున్నాయి..



ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా పూర్తి వివరాలు అప్‌డేట్ చేశాం. ఇప్పటి వరకు రూ.152 కోట్లు జమకాగా.. మరో 139 కోట్లు రావాల్సి ఉంది. వరుస క్రమంలో డబ్బులు జమవుతున్నాయి. రైతులు ఆందోళన చెందొద్దు.

- సంధ్యారాణి, డీఎం, సివిల్ సప్లయ్

నెల రోజులుగా ఎదురు చూస్తున్న..



గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో నెల క్రితం 90 బస్తాల వడ్లు అమ్మిన. ఇప్పటి వరకు ఖాతాలో డబ్బులు పడలేదు. సొసైటీ సిబ్బందిని అడిగితే వస్తయని చెబుతున్నారు. వానాకాలం పంటల సాగు పెట్టుబడికి పైస లేదు.

- కాంటివాడ సోమయ్య, కంచనపల్లి

ఉన్నతాధికారులు స్పందించాలి



ఇబ్రహీంపూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రంలో 276 బస్తాల ధాన్యం అమ్మి 40 రోజులు అవుతోంది. ఖాతాలో డబ్బులు జమకాలేదు. ఎవరికి ఫోన్ చేసినా స్పందన లేదు. విత్తనాలు, ఇతర కూలీలకు ఇవ్వడానికి చేతిలో చిల్లిగవ్వలేదు. ఉన్నతాధికారులు స్పందించి పైసలు జమచేయాలె.

- మేకల శ్రీనివాస్‌రెడ్డి, రఘునాథపల్లి

సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభం

వరంగల్ క్రైం: సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈనెలాఖరు వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరుగనుంది. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు సంబంధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు ఈసందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. అభ్యర్థులకు కేటా యించిన తేదీల్లో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 7,706 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలించనున్నట్లు సీపీ పేర్కొన్నారు. అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, దరఖాస్తుల సమయంలో ఏమైనా తప్పులు జరిగితే సరిదిద్దుకునేందుకు పోలీస్ నియామక బోర్డు అవకాశం కల్పించిందని తెలిపారు. తొలి రోజు 600 మంది అభ్యర్థులు సర్టిఫికెట్లు పరిశీలించనున్నట్లు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీసీపీ మురళీధర్, ట్రైనీ ఐపీఎస్ అంకిత్, ఏసీపీ డేవిడ్‌రాజ్, సీపీఓ ఏఓ రామకృష్ణస్వామి పాల్గొన్నారు.



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న సీపీ రంగనాథ్

సన్మానం



నర్మెట: పదవీవిరమణ పొందిన ఎండి షమీయొద్దీన్ (జీడీఎస్ ఎండి)ను మండలకేంద్రానికి చెందిన పలువురు బుధవారం సన్మానించారు. మండలకేంద్రంలోని బీపీఓలో గత 36 ఏళ్లుగా పోస్ట్‌మాన్‌గా విశిష్టసేవలందించిన ఆయన ఇక్కడి ప్రజలకు తలలోనాలుకగా నిలిచారని మాట్లాడుతూ పలువురు ఉద్వేగానికి లోనయ్యారు. బీపీఎం నిఖిత, ఎంఓలు బిక్షపతి, వీఆర్ మల్లారెడ్డి, ఉపాధ్యాయుడు బత్తుల నరేందర్, టైలర్ ప్రకాష్, టికటపల్లి శ్రీనివాస్, అవినాష్, అరవింద్, వెంకట రమణ, కందకట్ల ఉపేందర్, మనోహర్ తదితరులున్నారు.

మత్స్య సంఘాల సమాఖ్య చైర్మన్‌కు శుభాకాంక్షలు



రఘునాథపల్లి: తెలంగాన రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పిట్టల రవీందర్‌ను ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం సంఘం నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో రవీందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. సదానందం మత్స్యకార్మికులు ఆర్థికంగా ఎదగాలంటే దళారీ వ్యవస్థను రూపుమాపాలని చైర్మన్ దృష్టికి తీసుకవచ్చారు. చేపల వేటకు అనుకూలంగా ఉండేలా రిజర్వాయర్, చెరువుల్లో పేరుకు పోయిన కంప చెట్లను తొలగించి మత్స్య సంపద పెరిగేలా కృషి చేయాలని కోరగా తమ విజ్ఞప్తికి చైర్మన్ సానుకూలంగా స్పందించారన్నారు. ఆయన వెంట ముదిరాజ్ మహాసభ నాయకుడు నీరటి సుదాకర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణనాయక్

కొడకండ్ల: కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం చేకూరుతుందని పీసీసీ సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ నయవంచక పాలన కొనసాగిస్తుందని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని, బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పాలకుర్తిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కోరారు. కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం కావడం ఖాయమని, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం సంతరించుకొంటుందని ఆయన అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, సోమనర్సయ్య, రవీందర్, భిక్షపతి, వంశీకుమార్, సురేష్, రాము, మహేందర్, సారయ్య, హేమాని, రమేష్ పాల్గొన్నారు.

‘బహిరంగ సభకు తరలిరండి’

దేవరుప్పుల: నేడు(గురువారం) ఖమ్మంలో జరిగే బీజేపీ బహిరంగసభను అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావనాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఎన్నికైన రాంమోహన్‌రెడ్డిని మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాగాల నవీన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు గుగులోతు తిరుపతి, కాసాని సత్తన్న, బీజేవైఎం మండల అధ్యక్షుడు కరుణాకర్, ఉదయ్, బస్వ భాస్కర్, గణేష్, యాకన్న, భాస్కర్, బండి రాజు పాల్గొన్నారు.



రామ్మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం

జఫర్‌గఢ్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కూనూర్, తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూనూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఎండి పర్వేజ్ మాట్లాడుతూ బడీడు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు పాటుపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, లిల్లిమేరి, సర్పంచ్ మంద మల్లేశం, విద్యాకమిటీ చైర్మన్ కుంభోజి మహాదేవ్‌తో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెంకిర్యాలలో..

జనగామ రూరల్: మండలంలోని వెంకిర్యాలలో ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కీర్తి లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేస్తారని నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అశోక్, విద్యారాణి, స్వరూపతోపాటు తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

తరిగొప్పుల: 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్ సూచించారు. ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో తహసీల్దార్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, స్త్రీ, పురుష, తండ్రి, భర్త పేరు తప్పుగా నమోదు కావడం, శాశ్వతంగా వలసవెళ్లిన, మృతిచెందిన ఓటరు పేరు తొలగించడం, వివాహం జరిగి వారిని తీసివేయడం తదితర అంశాలపై రాజకీయ పార్టీ నాయకులతో చర్చించారు.వాటికి సంబంధించి ఫాం-6,7,8 స్థానిక బీఎల్ఓల వద్ద అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పింగిళి జగన్మోహన్‌రెడ్డి, ఎర్ర సిద్దులు, సుల్తాన్ యాదగిరి, యాటెల్లి సుదర్శన్, అంకం రాజారాం, పలుచాని రమేష్, ఆర్‌ఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో తహసీల్దార్, నాయకులు

యువత అన్నిరంగాల్లో రాణించాలి

నర్మెట: యువత చదువుతోపాటు క్రీడలు, రాజకీయ తదితర అన్నిరంగాల్లో రాణించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. మండలంలోని హన్మంతాపూర్, దొంగలచెలిమెతండాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బేజాడి ట్రస్ట్ అందించిన క్రికెట్ కిట్లను బుధవారం యువతకు అందించిన ఆయన మాట్లాడారు. దేశానికి వెన్నెముఖలాంటి యువత స్వామి వివేకానందుని ఆశయాలను భావితరాలకు అందించాలని, ప్రపంచదేశాలకు భారతదేశం ఆదర్శంగా నిలవాలని అది యువతతోనే సాధ్యమని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, సిద్దిపేట యువమోర్చా ప్రధాన కార్యదర్శి మనోజ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జంగిటి నాగేశ్వర్, గిరిజనమోర్చా అధ్యక్షుడు సాయినాథ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్టబోయిన రాజు, సురేష్, నరేష్, క్రాంతి యూత్ పాల్గొన్నారు.



క్రికెట్ కిట్లు అందజేస్తున్న బీరప్ప

పాలిటెక్నిక్‌లో ప్రవేశాలపై అవగాహన



మాట్లాడుతున్న రామకృష్ణ

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్‌లో ప్రవేశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల ఎలక్ట్రికల్ హెడ్ బీవీవీఎస్ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సివిల్ హెడ్ కె.నవీన్‌కుమార్, జనరల్ హెడ్ రాజ్‌కుమార్ మాట్లాడారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డీఈఈ, డీసీఈ బ్రాంచీలు ఉన్నాయని, కళాశాలలో మెరుగైన విద్యతో పాటు బాలురు, బాలికలకు హాస్టల్ సదుపాయం ఉందన్నారు. ఈనెల 14 నుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభమైందని, ప్రతీ బ్రాంచిలో 60 సీట్లు ఉన్నాయన్నారు. ఇటీవల ఘన్‌పూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నేషనల్ బోర్డు గుర్తింపు లభించిందన్నారు. సాంకేతిక విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు.

రూ. లక్ష పథకంలో పద్మశాలీలను చేర్చాలి



మాట్లాడుతున్న జనార్దన్

జనగామ రూరల్: ప్రభుత్వం అందించే రూ.లక్ష పథకంలో బీసీల్లో పద్మశాలీలను చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. లక్ష పథకంలో పద్మశాలీలను చేర్చకపోవడంపై అడిగితే సవరిస్తామనడం సరైందికాదన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని అన్నారు. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డును రద్దు చేయండి

బచ్చన్నపేట: బచ్చన్నపేట పట్టణాన్ని రెండుగా చీల్చుతున్న ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డును వెంటనే రద్దు చేయాలి బైపాస్ బాధితులు ధర్నా చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ పెట్రోల్ పంప్ ఎదుట రెండు గంటల పాటు ఆందోళన చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ చాలా మంది కూలనాలి చేసుకొని పోలీస్‌స్టేషన్ పక్కన ప్లాట్లు కొనుగోలు చేశామని అన్నారు. నాలా కన్వెన్షన్ కూడా అయిందని, జనగామ ఆర్డీఓ తప్పుడు నివేదిక వ్యవసాయ భూముల కింద చూపించి ఇవ్వడంతో ఎన్‌హెచ్365బీ బైపాస్ రోడ్డును ఈ ప్లాట్ల గుండా తీశారని అన్నారు. వెంటనే ఈ నోటిఫికేషన్ రద్దు చూస్తూ ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేయాలని కోరారు.



ధర్నా చేస్తున్న బైపాస్ బాధితులు

విద్యార్థులకు అభినందనలు

రఘునాథపల్లి: మండలంలోని మాదారం ప్రాథమిక పాఠశాల నాల్గో తరగతికి చెందిన ఐదుగురు విద్యార్థులు గురుకులాల పరీక్ష రాయగా.. ఐదుగురు ప్రతిభ చాటి గురుకులాల్లో సీట్లు పొందారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో గురుకులాల్లో సీట్లు దక్కించుకున్న దుంపలపల్లి ధనుష్‌కుమార్, సుప్రాంత్, హరిచరణ్, జాహ్నవి, బుంగోని హాసినిని సర్పంచ్, ఉపాధ్యాయులు అభినందిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడి రాంరెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల నాణ్యమైన విద్యాబోధనతోనే విద్యార్థులు గురుకులాల సీట్లు సాధించారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం చిదురాల నాగరాజం, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ రేసు కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ సౌందర్య, వైస్ చైర్మన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నర్మద, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న సర్పంచ్ రాంరెడ్డి, హెచ్ఎం నాగరాజం

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణలో అన్నివర్గాల ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎంకేసీఆర్ పనిచేస్తున్నారని, నిండు మనస్సుతో కేసీఆర్ ను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రంలో నియోజకవర్గ స్థాయి వైద్య ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముందుగా ఘన్‌పూర్‌కు జంటపట్టణమైన శివునిపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి భారీ సంఖ్యలో ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైద్యో నారాయణ హరి అని, వైద్యుడు దేవుడితో సమానమని, వైద్య వృత్తిలో పనిచేసే వారందరికి మానవత్వం, సామాజిక బాధ్యత ఉండాలన్నారు. ఆర్డీఓ కృష్ణవేణి, ఏసీపీ రఘుచందర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్‌కుమార్, జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, వైద్యులు డాక్టర్ సంధ్య, డాక్టర్ ఎన్.ప్రసన్నకృష్ణ, సర్పంచ్ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, గుర్రం రాజు, సీడీపీఓ ఫ్లోరెన్స్, ఏపీఎం కవిత పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

నమిలిగొండలో పల్లె దవాఖాన ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండలో ఎన్‌హెచ్ఎం నిధులు రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం (పల్లె దవాఖాన) భవనాన్ని ఎమ్మెల్యే రాజయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా పల్లెదవాఖాన భవనాన్ని నిర్మించారన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ హెల్త్ సబ్ సెంటర్‌కు నూతన భవనం మంజూరీ అయిందన్నారు. అనంతరం పల్లెదవాఖాన స్థలదాత పురమాని ఐలోనిని ఎమ్మెల్యే సన్మానించారు.

రోగులకు పండ్ల పంపిణీ

రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రంలోని యూపీహెచ్‌సీలో చేపట్టిన రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైద్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న కేసీఆర్

జఫర్‌గఢ్: ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో పాటుపడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిడుగులో రూ.11 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు.

డబుల్‌బెడ్రూం ఇళ్ల విషయమై ఎమ్మెల్యేను ప్రశ్నించిన మహిళలు

సాగరంలో నిర్వహించిన గ్రామ సభలో మహిళలు, గ్రామస్తులు డబుల్‌బెడ్రూం ఇళ్ల విషయమై ఎమ్మెల్యే రాజయ్యను ప్రశ్నించారు. గ్రామంలో ఇప్పటి వరకు ఏ ఒక్కరికి డబుల్‌బెడ్రూం ఇల్లు మంజూరు చేయలేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామానికి 70 డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి



నినాదాలు చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

పాలకుర్తి టౌన్: బీఎస్పీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు జిలుకర రవికుమార్ కోరారు. బుధవారం ఆయన పాలకుర్తిలో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ జెండాను ఎగురవేయాలన్నారు. అనంతరం బీఎస్పీ మండల నూతన కమిటీని జిల్లా ఇన్‌చార్జ్ నీర్మాల రాములు సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరిపెల్లి కుమార్, ఉపాధ్యక్షుడిగా జలగం బాబు. ప్రధాన కార్యదర్శిగా కోటి సుధాకర్, కోశాధికారిగా మాచర్ల విజయ్ కుమార్, బీవీఎఫ్ కన్వీనర్‌గా అజ్మీరా చందులాల్ ఎన్నికయ్యారు.